నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
06 నవంబర్ 2024
పేజీలు 8
nipuna
Every Wednesday Free Suppliment

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# జేఈఈ మెయిన్-2025



**దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలైన ఎన్ఐటీ, ఐఐటీ వంటి సంస్థల్లో ఇంజినీరింగ్ చదవడానికి, ఐఐటీల్లో ప్రవేశాల కోసం జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాయడానికి అర్హత కోసం మెయిన్ ఎగ్జామ్ నిర్వహిస్తారు. జాతీయ స్థాయిలో నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (మెయిన్)-2025 నోటిఫికేషన్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) విడుదల చేసింది. ఈ నేపథ్యంలో ఆ వివరాలు సంక్షిప్తంగా...**

**ఎవరు అర్హులు?**

- 2023, 2024లో ఇంటర్ ఉత్తీర్ణులు లేదా 2025లో ఇంటర్ సెకండియర్ పరీక్షలు రాయనున్న వారు కూడా ఈ పరీక్ష రాయవచ్చు.

**వయస్సు:** ఎటువంటి వయోపరిమితి లేదు.

**పేపర్-1**

- బీఈ/బీటెక్‌లో ప్రవేశాల కోసం ఈ పరీక్షను నిర్వహిస్తారు.

**పేపర్- 2ఏ**

- బీఆర్క్‌లో ప్రవేశాల కోసం ఈ పరీక్షను నిర్వహిస్తారు.

**పేపర్- 2బీ**

- ప్లానింగ్ ప్రవేశాల కోసం ఈ పరీక్షను నిర్వహిస్తారు.
- పరీక్ష కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) విధానంలో ఉంటుంది.
- పరీక్షలో రెండు సెక్షన్లు ఉంటాయి.
- పరీక్షను రెండు షిఫ్టుల్లో నిర్వహిస్తారు.
- మొదటి షిఫ్ట్ ఉదయం 9 నుంచి 12 వరకు, మధ్యాహ్నం షిఫ్ట్ 3–6 గంటల వరకు
- పరీక్షను ఇంగ్లిష్‌తో పాటు తెలుగు ఇతర 13 స్థానిక భాషల్లో నిర్వహించనున్నారు.

## జేఈఈ మెయిన్- 2025

- దేశవ్యాప్తంగా ఉన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్), ఐఐఐటీ, సీఎఫ్‌టీఐల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ పరీక్షను ఎన్‌టీఏ నిర్వహిస్తుంది.
- మెయిన్‌లో వచ్చిన స్కోర్ ఆధారంగా 2.50 లక్షల మందిని ఐఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాయడానికి ఎంపిక చేస్తారు.
- దేశంలోని కొన్ని ప్రైవేట్, డీమ్డ్ యూనివర్సిటీల్లో బీఈ/బీటెక్ ప్రవేశాల కోసం జేఈఈ మెయిన్ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకుంటారు.

NATIONAL TESTING AGENCY
Excellence in Assessment

## మార్పులు ఇవే

- జేఈఈ మెయిన్ సెక్షన్-బీ లో గత మూడేండ్లుగా కొనసాగుతున్న చాయిస్‌ను ఈసారి ఎత్తివేస్తున్నట్లు ఎన్‌టీఏ ప్రకటించింది.
- మొత్తం 75 ప్రశ్నలు. ఒక్కో ప్రశ్నకు 4 మార్కులు. మొత్తం 300 మార్కులు
- గతంలో అంటే 2021, 2022, 2023లో 90 ప్రశ్నలు ఇచ్చారు. దానిలో 75 ప్రశ్నలకు సమాధానాలు రాయాల్సి ఉండేది. ఈసారి 75 ప్రశ్నలు ఇస్తారు. ఎటువంటి చాయిస్ ఉండదు.

### మొదటి సెషన్

- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 22
- **పరీక్ష తేదీలు:** 2025, జనవరి 22 – జనవరి 31 మధ్య నిర్వహిస్తారు.
- **ఫలితాల వెల్లడి:** ఫిబ్రవరి 12 నాటికి

### రెండో సెషన్

- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 31 – ఫిబ్రవరి 24 వరకు
- **పరీక్ష తేదీలు:** ఏప్రిల్ 1–8 మధ్య
- **ఫలితాల వెల్లడి:** ఏప్రిల్ 17 నాటికి
- **పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్:** https://jeemain.nta.nic.in.

కేశవపంతుల వేంకటేశ్వరశర్మ